

ప్రధమ చికిత్సపై ఆశాలకు శిక్షణ

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: పాము కాటు, గుండెపోటు సందర్భాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు ప్రధమ చికిత్సపై ఇండియన్ రెడ్‌క్రాస్ నేతత్వంలో మంగళవారం స్థానిక కాజూరు, టెలిఫోన్ కాలనీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఆశా వర్కర్లకు ఇండియన్ రెడ్‌క్రాస్ ప్రతినిధులు అవగాహన కల్పించారు. స్వర్గీయ ఎంవి కేశవరెడ్డి మెమోరియల్ ఫౌండేషన్ వారి సౌజన్యంతో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని రెడ్‌క్రాస్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ విజయ్ కుమార్ తెలిపారు. చిత్తూరు రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో ఫీల్డ్ ఆఫీసర్ చిరంజీవి ప్రథమ చికిత్సశిక్షణలు దర్గా సర్కిల్‌లో ఉన్న వైయస్సార్ అర్బన్ ప్రైమరీ హెల్త్‌సెంటర్లో శిక్షణ ఇచ్చారు. ఇందులో 30 మంది ఆశా వర్కర్లు, అర్బన్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నజ్మా, రెడ్‌క్రాస్ సెక్రెటరీ సహదేవ నాయుడు, పాపిరెడ్డి పాల్గొన్నారు.



సడలని సంకల్పం

- 8వ రోజూ అంగన్‌వాడీల నిరవధిక సమ్మె
- వంటావార్పుతో నిరసన
- సమస్యలు పరిష్కారమయ్యేంత వరకూ కొనసాగిస్తాం.. సిఐటియు రాష్ట్ర కార్యదర్శి నరసింహారావు

ప్రజాశక్తి- కుప్పం: రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీల న్యాయమైన సమస్యలు పరిష్కారం కోసం సమ్మె చేస్తుంటే అర్ధరాత్రిలో అంగన్వాడీ సెంటర్లు తాళాలు పగలగొట్టడాన్ని నిరసిస్తూ మంగళవారం కుప్పం ప్రాజెక్టులో భారీ ఎత్తున నిరసన కార్యక్రమం సిఐటియు ఆధ్వర్యంలో జరిగింది. ఈకార్యక్రమానికి సిఐటియు రాష్ట్ర కార్యదర్శి నరసింహారావు, ఏపీ అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా గౌరవాధ్యక్షుడు వాడ గంగరాజు, యూనియన్ జిల్లా కార్యదర్శి షకీలా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పదేపదే చర్చల పేరుతో సమస్యలు పరిష్కారం చేయకుండా నానబెడుతున్నదని అనివార్య పరిస్థితిలో సమ్మెకు వెళ్లాల్సివచ్చిందని తెలిపారు. సమ్మె సందర్భంగా సమస్యలను పరిష్కారం చేసే దిశగా ఆలోచించకుండా దౌర్జన్యానికి దిగుతూ సమ్మెలో ఉంటున్న అంగన్వాడీలకు సంబంధం లేకుండా రాత్రుల్లో వెళ్లి సెంటర్ తాళాలు పగలకొట్టడం దుర్మార్గమని ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. గతంలో అనేక పోరాటాలు సందర్భంగా ప్రభుత్వాలు అరెస్టులు చేయడం కేసులు పెట్టడం లాంటి పద్ధతిలో అణచివేయడం ప్రయత్నం చేశారు తప్ప దౌర్జన్యం చేయలేదని, నేటి ప్రభుత్వం భౌతికంగా దాడులకు దిగడం దారుణమని అన్నారు. ప్రభుత్వం ఇలాగే మొండిగా వ్యవహరిస్తే పోరాటాన్ని మరింత ఉధతం చేస్తామని దానికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఇప్పటికైనా రాష్ట్రప్రభుత్వం స్పందించి ముఖ్యమైన సమస్యలు వేతనాలు పెంచడం, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాటివిటీ అమలు చేయడం లాంటి వాటిని పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రప్రభుత్వ దౌర్జన్య కాండను తీవ్రంగా ఖండించారు. తప్పుడు పద్ధతుల్లో సమ్మెను భగ్నం చేయాలని చూస్తే అంగన్వాడీల విషయంలో అది సాధ్యం కాదని వాళ్ళ ఐక్యత వాళ్ళ పోరాటం రెట్టింపు అవుతుందని హెచ్చరించారు. మహిళా పక్షపాత అని చెప్పుకునే ప్రభుత్వం అంగన్వాడీలు మహిళలు లాగా కనపడడం లేదా అని ప్రశ్నించారు. అంగన్వాడీలు గొంతెమ్మ కోరికలు కోరడం లేదని మీరు ఇచ్చిన హామీలే అమలు చేయమని అడుగుతుంటే దౌర్జన్యాలు చేయడం తగదన్నారు. దీనికి తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. గత ప్రభుత్వాలు కూడా ఇలా అణచివేయడానికి ప్రయత్నం చేస్తే ప్రభుత్వాన్ని కూల్చేసిన శక్తి అంగన్వాడీలకు ఉందని అలాంటి పరిస్థితి తెచ్చుకోవద్దని హితవు పలికారు. జిల్లాలోని అధికారులు కూడా ఇష్టారాజ్యంగా వ్యవహరించడం సరైంది కాదు. చట్టాన్ని కాపాడాల్సిన అధికారులే చట్టవిరుద్ధంగా వ్యవహరిస్తే ఆగ్రహానికి గురికావాల్సి ఉంటుందని అన్నారు. ఇప్పటికైనా అంగన్వాడీ సమస్యలను పరిష్కారం చేసి దిశగా ఆలోచించాలని డిమాండ్ చేశారు. యూనియన్ జిల్లా అధ్యక్షురాలు లలిత, ప్రాజెక్టు నాయకులు సరళ, కస్తూరి, ప్రమీల, అంగన్వాడీలు పాల్గొన్నారు.



కుప్పంలో మాట్లాడుతున్న రాష్ట్ర నాయకులు నరసింహారావు

చిత్తూరు అర్బన్: సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీలు చేపట్టిన సమ్మె మంగళవారానికి ఎనిమిదో రోజుకు చేరుకుంది. అంగన్వాడీల కోరికలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీలు ఉద్యమాన్ని తీవ్రతరం చేశారు. చిత్తూరు జిల్లాలోని 11 ప్రాజెక్టులో అంగన్వాడి కార్యకర్తలు, సహాయకులు సమ్మెలో పాల్గొంటున్నారు. జిల్లా వ్యాప్తంగా అంగన్వాడీల సమస్యలపై ప్రభుత్వ తీరు నిరసిస్తూ వంటావార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి షకీలా కుప్పం, శాంతిపురం, వీకోట, పలమనేరు అంగన్వాడీల నిరసన కార్యక్రమాల్లో పాల్గొని అంగన్వాడీల సమస్యల పట్ల ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు అత్యంత దారుణంగా ఉందని ప్రధాన డిమాండ్లైన జీతాల పెంపు, గ్రాడ్యుటిటీ అమలు అంగీకరించేంత వరకు సమ్మె కొనసాగుతుందని అన్నారు. సిఐటియు రాష్ట్ర కార్యదర్శి నరసింగరావు, అంగన్వాడీవర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు వాడ గంగరాజు అంగన్వాడీల సమ్మెకు సంపూర్ణ మద్దతును ప్రకటించారు. అంగన్వాడీల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించేంత వరకు సమ్మె కొనసాగుతుందని స్పష్టం చేశారు. జిల్లాకేంద్రం చిత్తూరు ప్రాజెక్టు వద్ద నిర్వహించిన అంగన్వాడీల నిరసన కార్యక్రమంలో సిఐటియు జిల్లా జిల్లా అధ్యక్షులు చైతన్య, యూనియన్ నాయకులు సజని, మమత, ప్రభావతి, వందలాదిమంది అంగన్వాడీలు పాల్గొన్నారు. అంగన్వాడీల సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించకుంటే రానున్న ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.

బైరెడ్డిపల్లి: అంగన్వాడీ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చేస్తున్న సమ్మె మంగళవారంతో ఎనిమిదవ రోజుకు చేరుకుంది. ఈసందర్భంగా ఐసిడిఎస్ పలమనేరు ప్రాజెక్టు అంగన్‌వాడీలు వంటావార్పు చేసి నిరసన తెలిపారు. అనంతరం సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆర్డీవోకు మెమోరాండం సమర్పించారు. నాయకులు ఓబుల్ రాజు, గిరిధర్ గుప్తా, శాంతి, సరస్వతి, పద్మమ్మ, చిలకమ్మా, లక్ష్మి, జానకి, మంజునాథ్ పాల్గొన్నారు.

యాదమరి: తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీలు చేపట్టిన సమ్మెలో భాగంగా మంగళవారం ఎనిమిదవ రోజు మండల కేంద్రమైన యాదమరి తహాశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా అంగన్వాడీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి షకీలా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించే వరకు సమ్మె విరమించేది లేదని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సమస్యలకు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని లేకుంటే జిల్లావ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాలను కలుపుకొని సమ్మెను మరింత ఉధతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అంగన్వాడీ వర్కర్స్ చేపడుతున్న సమ్మెకు మండల విలేజ్ రెవెన్యూ అసోసియేషన్ సంఘం నిరసనలో పాల్గొని సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో వీఆర్‌ఏల సంఘం అధ్యక్షులు దేవరాజులు, చంద్రయ్య, పరదేశి, లక్ష్మీనారాయణ మండల అధ్యక్షురాలు మమత, ప్రమీల, అంబిక, వాణి, శబరి పాల్గొన్నారు.



యాదమరిలో..



పలమనేరులో..

వెదురుకుప్పం: గత 8 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న అంగన్వాడీల న్యాయమైన కోర్కెలు తీర్చడంలో వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని చిత్తూరు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పోటుగారి భాస్కర్ అన్నారు. చిత్తూరు జిల్లా కేంద్రంలోని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయం వద్ద అంగన్వాడీ సిబ్బంది చేస్తున్న నిరవధిక సమ్మెకు కాంగ్రెస్ పార్టీ తరపున సంఘీభావం తెలిపారు. పీసీసీ డెలిగేట్ విక్టోరియా, జీడీ నెల్లూరు కన్వీనర్ నారాయణస్వామి, సమన్వయ కమిటీ సభ్యులు గోవర్ధనరెడ్డి, సుబ్బారాయులు, కన్నన్, కందుకూరి హుమేష్ పాల్గొన్నారు.



చిత్తూరులో అంగన్వాడీల సమ్మెకు మద్దతు తెలుపుతున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పోటుగారి భాస్కర్

నగరంలో కనిష్ట స్థాయికి వాయు కాలుష్యం

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: చిత్తూరునగర పరిధిలో వాయు కాలుష్యాన్ని కనిష్ట స్థాయికి తగ్గించడానికి అవసరమైన అన్నిచర్యలు తీసుకుంటున్నట్లు నగర కమిషనర్ డాక్టర్ జె.అరుణ చెప్పారు. ఎన్ క్యాప్ జిల్లాస్థాయి ఇంప్లిమెంటేషన్ కమిటీ సమావేశం మంగళవారం నగరపాలక కార్యాలయంలో జరిగింది. సీపీసీబీ రీజనల్ డైరెక్టర్ కరుణాకర్, గాదంకి ఎన్ఏఆర్ఎల్ శాస్త్రవేత్తల బందం, కమిటీ సభ్యులు, కమిటీలోని వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ ఎన్ క్యాప్ నిధులతో చేపట్టిన పనులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. నగరంలో ప్రధాన కూడళ్ళలో చేపట్టిన గ్రీనరీ పనులు, డివైడర్ల నిర్మాణం, ఫౌంటెన్ల ఏర్పాటు వల్ల సంబంధిత ప్రాంతాల్లో గాలిలో నాణ్యతను వీలైనంతగా పెంచేందుకు చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. మిగిలిన కొన్ని పనులను జనవరి నాటికి పూర్తి చేస్తామన్నారు. ఈ సందర్భంగా నగరంలో గాలి నాణ్యతపై ఎన్ఏఆర్ఎల్ శాస్త్రవేత్తలు రూపొందించిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తిలకించారు. నగరంలో గాలి కాలుష్యం ఏఏ కాలాల్లో, ఏ ప్రాంతాల్లో ఏ విధంగా నమోదు అవుతుంది, వీటిని తగ్గించేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవాలనే అంశాలను వివరించారు. కమిటీలోని శాఖలన్నీ సమన్వయంతో పనిచేయడం ద్వారా నగరంలో గాలి కాలుష్యం తగ్గించడానికి కషి చేయాలన్నారు. ప్రధానంగా ఇండస్ట్రియల్, ట్రాఫిక్ రద్దీ ఎక్కువ ఉన్న ప్రాంతాల్లో మరిన్ని చర్యలు చేపట్టాలన్నారు. గాలి నాణ్యతకు సంబంధించి గిరింపేట పార్కులో ఏర్పాటు చేసిన డిజిటల్ బోర్డులో ఎప్పటికప్పుడు వివరాలను నమోదు అవుతుంటాయని వివరించారు. కార్యక్రమంలో ఏపీపీసీబీ శాస్త్రవేత్త సుధాకర్, ఎన్ఏఆర్ఎల్ శాస్త్రవేత్త వికాస్ సింగ్, ఎంఈ గోమతి, ఎంహెచ్ఓ డాక్టర్ లోకేష్, వ్యవసాయ, పరిశ్రమలశాఖ ఏడీలు, రవాణా, పోలీసు అధికారులు, డీఈలు, ఏఈలు శానిటరీ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

'ఆడుదాం ఆంధ్ర'కి పక్కాగా ఏర్పాట్లు

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: నగరపాలక సంస్థ పరిధిలో నిర్వహించాల్సిన 'ఆడుదాం - ఆంధ్ర' కార్యక్రమానికి పక్కాగా ఏర్పాట్లు చేపట్టాలని నగర కమిషనర్ డాక్టర్ జె.అరుణ అడ్మిన్ కార్యదర్శులను ఆదేశించారు. మంగళవారం మధ్యాహ్నం నగరపాలక కార్యాలయంలో 'ఆడదాం - ఆంధ్ర' కార్యక్రమం నిర్వహణ, ఆస్తిపన్ను వసూళ్లపై సమీక్ష నిర్వహించారు. ఆడుదాం -ఆంధ్ర నిర్వహణకు సంబంధించి వార్డు స్థాయిలో రిజిస్ట్రేషన్ వేగంగా పూర్తి చేయాలన్నారు. టీముల ఏర్పాటు, మైదానాలను సిద్ధం చేసే పనులను వేగవంతం చేయాలన్నారు. నగరపాలక పరిధిలో ఆస్తిపన్ను వసూలను మరింత వేగవంతం చేయాలని, దీర్ఘకాలిక, మొండి బకాయిలపై ప్రత్యేకదష్టి సారించాలన్నారు. రోజువారి లక్ష్యాలను నిర్దేశించుకుని వరకు పనులు వసూలు పూర్తి చేయాలన్నారు. ఈసమావేశంలో సహాయ కమిషనర్ గోవర్ధన్, సీఎంఎం గోపి, అడ్మిన్ కార్యదర్శులు పాల్గొన్నారు.

డ్వాక్రా మహిళలకు బట్టలు పంపిణీ

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని ఏపీఎస్ ఆర్టీసీ వైస్‌చైర్మన్ విజయానందరెడ్డి చిత్తూరు నియోజకవర్గంలోని 503వేల మంది డ్వాక్రా మహిళలకు బట్టలు పంపిణీ చేయనున్నారు. చిత్తూరు నగరం 1వ డివిజన్ ఎస్వీ సెట్ సమీపంలోని అయ్యప్ప గార్డెన్ వేదికగా ఈనెల 21న మహిళలకు లబ్ధిపంపిణి కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మురకంబట్టులోని సాయి కన్వేషన్ సెంటర్‌లో జరుగుతున్న ఏర్పాట్లను విజయానందరెడ్డి పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ పేదల కోసం తపించే సీఎం జగన్ మోహన్‌రెడ్డి మళ్ళీ ముఖ్యమంత్రిగా ఎన్నిక కావాలని ప్రజలందరూ ఆకాంక్షిస్తున్నారని వెల్లడించారు. ఈకార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, వైసీపీ ముఖ్యనాయకులు హాజరు కానున్నారని, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



పంపిణీ చేయనున్న బట్టలను చూపుతున్న విజయానంద రెడ్డి

పారదర్శకంగా ఓటరు జాబితా తయారు చేయండి : జెసి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ఓటర్ల జాబితాను పారదర్శకంగా ఎటువంటి తప్పులు లేకుండా తయారు చేయాలని, ఆడుదాం- ఆంధ్ర కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు అన్నారు. మంగళవారం జిల్లా సచివాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి డిఆర్ఓ ఎన్.రాజశేఖర్, జెడ్పి సీఈవో ప్రభాకర్ రెడ్డిలతో కలిసి ఆర్డీఓలు, ఈఆర్వోలు, ఏఈఆర్ఓలు, తహశీల్దార్లు, ఎంపీడీఓలు, బిఎల్ఓలతో జాయింట్ కలెక్టర్ వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా జాయింట్ కలెక్టర్ కలెక్టర్ పి.శ్రీనివాసులు మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్ర కార్యక్రమానికి సంబంధించి ఇప్పటికే క్షేత్రస్థాయికి క్రీడా సామాగ్రి చేరిందని, దీనికి సంబంధించి పూర్తిస్థాయిలో ఆన్లైన్ రిసిప్ట్ ఇవ్వాలని అన్నారు. ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్‌రెడ్డి ఈ కార్యక్రమానికి సంబంధించి ఈనెల 20న వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించనున్నారని, పెండింగ్ ఏర్పాట్లను పూర్తి చేసుకోవాలని అన్నారు. ప్రధానంగా గ్రౌండ్ ప్రిపరేషన్ ప్రక్రియను పూర్తి చేసుకోవాలన్నారు. ఎన్నికలకు సంబంధించి ఓటర్ల జాబితాను పారదర్శకంగా తయారు చేయాలని క్షేత్రస్థాయిలో బిఎల్వోలు తగిన శ్రద్ధ తీసుకొని పూర్తి చేయాలని, తప్పనిసరిగా బిఎల్ఓ రిజిస్టర్ నిర్వహించాలన్నారు. బిఎల్ఓల రిజిస్టర్ నిర్వహణకు సంబంధించి ఫార్మాట్లను పూర్తిచేసే విధానాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అవగాహన కల్పించారు. బిఎల్వోలు ధవీకరించిన జాబితాలు ఏఈఆర్ఓలు, ఈఆర్వోల వద్ద ధ్రువీకరించాల్సి ఉంటుందన్నారు. ఈపీ రేషియో, జెండర్ రేషియో కచ్చితంగా ఉండేటట్లు చూసుకోవాలని అన్నారు. ఎన్నికల ప్రక్రియకు సంబంధించి రిసెప్షన్ సెంటర్లు, డిస్పాచ్ సెంటర్లు, స్ట్రాంగ్ రూములు, కౌంటింగ్ కేంద్రాల గురించి నివేదికలు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో డిజాస్టర్ మేనేజ్మెంట్ అధికారి శివయ్య, ఈడి బిసి కార్పొరేషన్ శ్రీదేవి, ఎస్‌డిసి భవాని, డిపిఓ లక్ష్మి, జిల్లా వ్యవసాయ, పశుసంవర్ధక, మత్స్యశాఖల అధికారులు మురళీకష్ణ, ప్రభాకర్, రవికుమార్ రెడ్డి, డిడి గ్రౌండ్ వాటర్ గోవర్ధన్ రెడ్డి, డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ ఆఫీసర్ బాలాజీ, డిపిఆర్‌సి షణ్ముగ రామ్, డిఎల్‌డివో రవికుమార్, ఎలెక్షన్ సెల్ సూపరింటెండెంట్ బ్యూలా పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు

కాఫీ విత్ క్లాప్ మిత్ర

కార్మికులతో కమిషనర్ మాటామంతి



పారిశుద్ధ్య కార్మికులతో కలిసి కాఫీ తాగుతున్న నగర కమిషనర్ అరుణ

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: అక్కడ అంతా సమానమే.. అధికారులు, పారిశుద్ధ్య కార్మికులు (క్లాప్‌మిత్రలు) కలిసి కాఫీ తాగుతూ మాట్లాడుకున్నారు. కమిషనర్ డాక్టర్ జె.అరుణ స్వయంగా క్లాప్‌మిత్రలతో మాటల కలిపి యోగక్షేమాలు అడిగారు. 'కాఫీ విత్ క్లాప్ మిత్ర' ఇందుకు వేదికగా నిలిచింది. మంగళవారం ఉదయం మసీదుమిట్ట వద్ద కార్మికులతో కలిసి కాఫీ తాగుతూ వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, ఆరోగ్య పరిరక్షణ కోసం నగరపాలక సంస్థ నుండి అన్ని రకాల సహకారాన్ని అందిస్తామన్నారు. విధుల్లో ఉన్నప్పుడు చేతి గ్లౌజులు, రేడియం స్టిక్కర్ కలిగిన జాకెట్ కచ్చితంగా ధరించాలన్నారు. చెత్తసేకరణకు సంచులు కావాలని కార్మికులు అడగగా వెంటనే తెప్పించి పంపిణీ చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలతో మర్యాదగా మెలగాలని, క్లాప్ ముఖ్య ఉద్దేశాన్ని తెలియజేసి అవగాహన కల్పించాలని కమిషనర్ క్లాప్ మిత్రలు, డ్రైవర్లకు చెప్పారు. క్లీన్ ఆంధ్రప్రదేశ్ (క్లాప్) కార్యక్రమాన్ని ఎందుకు అమలు చేస్తున్నాము, వ్యర్థాలను తడి, పొడిగా సేకరించడం వల్ల కలిగే లాభాలను, పర్యావరణ పరిరక్షణ అంశాలను వివరించాలన్నారు. ప్రజలతో స్నేహపూర్వకంగా మెలగడం ద్వారా క్లాప్ లక్ష్యాలను, ఉద్దేశాలను సాధించేందుకు కషి చేయాలన్నారు. అనంతరం కమిషనర్ గిరింపేట పరిధిలో క్లాప్ వాహనం రికార్డులను తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఎంహెచ్ఓ డాక్టర్ లోకేష్, శానిటరీ ఇన్స్పెక్టర్లు చిన్నయ్య నరసింహ, లోకనాథం, పారిశుద్ధ్య పర్యావరణ కార్యదర్శులు, మేస్త్రిలు పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్‌లో ఎస్పీ తనిఖీలు

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: పెనుమూరు పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ వై.రిశాంత్ రెడ్డి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్‌కి విచ్చేసిన ఎస్పీ సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం పోలీసు స్టేషన్ పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించారు. పోలీసుస్టేషన్ నిర్వహణ, సిబ్బంది పనితీరు, విధులు, ముఖ్యమైన కేసుల దర్యాప్తు, స్టేషన్‌లో నిర్వహిస్తున్న కేసు డెయిరీ, విలేజ్ రోస్టర్, వివిధ క్రైమ్ రికార్డులను పరిశీలించారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు తీసుకున్న చర్యలను సమీక్షించారు. రోడ్డు భద్రతా నియమాల ఉల్లంఘనపై చర్యలు తీసుకోవాలని, డ్రంకెన్ డ్రైవ్, రోడ్డు భద్రతా నియమాలపై కళాశాలలు, పాఠశాలల్లో అవగాహన సదస్సులు నిర్వహించాలని సూచించారు. హత్యలు, హత్యాయత్నాలు, క్రైమ్ ఎగైనెస్ట్ ఉమన్, గర్ల్ మిస్సింగ్, ప్రాపర్టీ కేసులు, రోడ్డు ప్రమాదాలు, తదితర కేసుల రికార్డ్స్‌ను పరిశీలించారు. పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసుల్లో పెండింగ్ కేసులు వాటి స్థితిగతులు, నిందితుల అరెస్టు, కేసుల దర్యాప్తు తీరుతెన్నులు వాటి పురోగతిపై కేసుల ఫైల్స్‌ను పరిశీలించి నిందితులు అరెస్ట్ కాని కేసులలో నిందితులను త్వరగా అరెస్ట్ చేయాలని ఆదేశించారు. అలాగే సమన్లు, నాన్ బెయిలబుల్ వారెంట్లు పెండింగ్‌లో ఉంచకుండా సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆయా పోలీస్ స్టేషన్ అధికారులను ఆదేశించారు. పోలీస్‌స్టేషన్ పరిధిలో నమోదైన ముఖ్యమైన కేసులు, పాత గ్రేవ్ కేసులను సమీక్షించారు. పోలీస్‌స్టేషన్లో నమోదైన కేసుల్లో వత్తి నైపుణ్యత, సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి త్వరితగతిన విచారణ పూర్తిచేసి, నిర్దేశిత కాలవ్యవధిలో కోర్టులో ఛార్జ్ షీట్ ఫైల్ చేసి, సమర్థవంతమైన ట్రయిల్ ద్వారా నిందితులకు కఠిన శిక్ష పడేలా చేయాలని సూచించారు. సివిల్, భూతగాదాలు, పాత గొడవల్లోని, అనుమానం ఉన్న వ్యక్తులను గుర్తించి బైండోవర్ చెయ్యాలని సూచించారు. అదే విధంగా పోలీసు స్టేషన్ పరిధిలో గల స్కూల్స్ వద్ద, హోటల్స్ లాంటి ప్రదేశాలలో నిఘా ఏర్పాటు చేయాలని, ఎక్కువగా విజిబుల్ పోలీసింగ్ చేయాలని, సమర్థవంతమైన నేర నియంత్రణ, నివారణ చర్యలు చేపట్టాలని, రౌడీ షీటర్ల కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచాలని, నేరాల అడ్డుకట్టకు నైట్ బీట్ వ్యవస్థను బలోపేతం చేయాలని ఆదేశించారు. గ్రామ/వార్డు సచివాలయాల పోలీసులు ఇంటింటికి వెళ్లి మహిళలపై జరుగుతున్న నేరాలు, మ్యాట్రిమోనియల్ ఇష్యూస్‌పై దష్టిపెట్టాలని, అంతేకాకుండా సైబర్ నేరాలు, ముఖ్యంగా లోన్ యాప్‌ల మోసాలు, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, ఫోక్సో నేరాలపై అవగాహన కల్పించాలన్నారు. పోలీసుస్టేషన్ సిబ్బందికి సంబంధించిన సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. సిబ్బందికి డిపిఓలో పెండింగ్ సమస్యలను కూడా అడిగి తెలుసుకున్నారు. వారి సమస్యలను పరిశీలించి సత్వరమే పరిష్కారం చేస్తానని సిబ్బందికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో చిత్తూరు ఎస్‌డిపిఓ శ్రీనివాస మూర్తి, ట్రైనీ డీఎస్పీ పావన్ కుమార్, ఈస్ట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గంగి రెడ్డి, పెనుమూరు ఎస్ఐ అనిల్ కుమార్, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



పెనుమూరు పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేస్తున్న జిల్లా ఎస్పీ రిశాంత్ రెడ్డి

గర్భస్థ పిండ లింగ నిర్ధారణ చట్ట రీత్యానేరం

జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రెటరీ, సీనియర్ సివిల్ జడ్జి



సమావేశంలో మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి కరుణ కుమార్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం చట్టరీత్యా నేరమని, ఉల్లంఘించిన వారిపై క్రిమినల్ చర్యలు చేపట్టడం జరుగుతుందనని జిల్లా లీగల్ సర్విస్ అథారిటీ సెక్రెటరీ, సీనియర్ సివిల్ జడ్జి ఐ.కరుణకుమార్ తెలిపారు. మంగళవారం డిఆర్‌డిఏ సమావేశ మందిరంలో పిసి అండ్ పిఎన్‌డిటి చట్టం, స్త్రీల హక్కులపై జిల్లాస్థాయి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ ప్రభావతీ దేవి, డిఆర్డిఏ పిడి తులసి, బిసి, సాంఘీక సంక్షేమ శాఖల అధికారులు రబ్బాని బాషా, రాజ్యలక్ష్మి, డిఐఓ డాక్టర్ రవిరాజు, దిశ ఎస్ఐ నాగసౌజన్య, స్వయం సహాయ సంఘాల మహిళలు, వైద్య సంబంధిత శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా లీగల్ సర్విస్ అథారిటీ సెక్రెటరీ, సీనియర్ సివిల్ జడ్జి ఐ.కరుణకుమార్‌లి మాట్లాడుతూ గర్భస్థ పిండ లింగనిర్ధారణ పరీక్షలు చేయడం చట్ట రీత్యా నేరమని, ఉల్లంఘించిన వారిపై క్రిమినల్ చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. చట్టాలను ఉల్లంఘిస్తే మొదటిసారి మూడు సంవత్సరాలు జైలు శిక్ష, రూ.10 వేలు జరిమానా, రెండవసారి నేరం చేస్తే 5 సంవత్సరాలు జైలు శిక్ష, రూ.50వేలు జరిమానా విధించడం జరుగుతుందన్నారు. డిఎంఅండ్ హెచ్ఓ డాక్టర్ ప్రభావతీ దేవి మాట్లాడుతూ సమాజంలో స్త్రీలుగా ఆడ బిడ్డలను రక్షించాల్సిన బాధ్యత ఉందన్నారు. ఆడపిల్లలకు మంచి చదువును అందిస్తే వారు సమాజంలో అన్ని రంగాలలో రాణిస్తారని తెలిపారు. డిఆర్‌డిఏ పీడీ తులసి మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల మహిళలు వారు నివాసముంటున్న ప్రాంతాలలో గర్భస్థ లింగపిండ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు వారి దృష్టికి వస్తే జెండర్ కమిటీ దృష్టికి తీసుకురావాలని కోరారు.

జాతీయస్థాయి త్రోబాల్ పోటీలకు ధనుష్

ప్రజాశక్తి- కుప్పం: మండలంలోని టి.సదుమూరు గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న కె.ధనుష్ త్రోబాల్ పోటీల్లో జాతీయస్థాయికి ఎంపిక అయినట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ.పద్మనాభరాజు తెలియజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల నంద్యాలలో జరిగిన అండర్- 17, అండర్- 14 క్రీడాపోటీలు జరిగాయని, రాష్ట్రస్థాయి పోటీల్లో తమ పాఠశాల నుంచి మొత్తం ఆరుగురు విద్యార్థులు పాల్గొన్నారని, అందులో అండర్-17 పోటీలలో పదవ తరగతి చదువుతున్న ధనుష్ త్రోబాల్ క్రీడలో ఉత్తమ ప్రతిభను కనబరిచారని, అండర్- 14 క్రీడా పోటీలలో తమ పాఠశాలలో ఎనిమిదవ తరగతి చదువుతున్న నిత్యశ్రీ అనే విద్యార్థిని ఉత్తమ ప్రతిభను కనబరిచి రాష్ట్రస్థాయిలో రెండవ స్థానాన్ని సాధించడం ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులతో పాటు వారికి ఉత్తమశిక్షణ అందించిన వ్యాయామ సంచాలకులు ప్రకాశన్‌లను పాఠశాల ఉపాధ్యాయ బందం అభినందించారు.



విద్యార్థులను అభినందిస్తున్న హెచ్ఎం పద్మనాభరాజు

విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలి

ప్రజాశక్తి-యాదమరి: విద్యార్థులు సైన్స్ పట్ల అవగాహన పెంచుకొని భవిష్యత్తులో శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఎంఈవో రుక్మిణమ్మ తెలిపారు. మంగళవారం యాదమరి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తాము ఎంచుకున్న రంగంలో లోతైన అధ్యయనం చేయాలని వాటిపై అవగాహన పెంచుకోవాలన్నారు. ఉపాధ్యాయులు సైన్స్ ఆవశ్యకతపై విద్యార్థులకు పూర్తి అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు 67 నమూనాలు ప్రదర్శించారు. అత్యుత్తమ నమూనాలను ఎంపిక చేసి విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. యాదమరి పాఠశాలకు చెందిన కార్తీక్ మొదటి బహుమతి, రెండవది పి.గొల్లపల్లి పాఠశాలకు చెందిన దుర్గానాథ్‌కి, మూడవది కె.గొల్లపల్లి పాఠశాలకు చెందిన జి.కార్తీక్‌కి, గ్రూప్ ప్రదర్శల్లో మొదటి స్థానంలో వరిగపల్లె పాఠశాలకు, రెండవ స్థానంలో కె.గొల్లపల్లి ఉన్నత పాఠశాలకు, మూడవ బహుమతి డి.కె.చెరువు ఉన్నత పాఠశాలకు అందజేశారు. టీచర్స్ కేటగిరిలో షబ్బీర్, శ్రీ రంగలక్ష్మి, పి.ప్రసన్నలకు ప్రశంస పత్రాలను అందించారు. విజేతలను ఎంఈవో అభినందించారు. కార్యక్రమంలో హెచ్ఎల్ఎన్ ప్రసాద్, హెచ్ఎం గిరిరాజా, కనకాచారి, దామోదర రెడ్డి, కృష్ణారెడ్డి, భాస్కర్‌రెడ్డి, హిమబిందు, విజయకుమార్, కల్యాణ, రాణి ఉన్నారు.


యాదమరి: విద్యార్థులను అభినందిస్తున్న ఎంఈవో


పుంగనూరు: నమూనాలు ప్రదర్శిస్తున్న విద్యార్థులు

పుంగనూరు: విద్యార్థులు వైజ్ఞానిక విషయాలపై ఆసక్తి కనబరిచి భవిష్యత్తులో శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఎంఈఓ చంద్రారెడ్డి ఆకాంక్షించారు. స్థానిక బసవరాజ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి సైన్స్ వైజ్ఞానిక ప్రదర్శన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కంప్యూటర్ యుగంలో పోటీపడి ఉన్నత స్థాయికి ఎదగాలని చెప్పారు. మండల స్థాయిలో 60 నమూనాలు ప్రదర్శించగా వాటిలో కొన్ని నిపుణుల ద్వారా జిల్లాస్థాయికి ఎంపిక చేసినట్లు తెలిపారు. జిల్లాస్థాయి ప్రదర్శనకు మొదటి బహుమతిగా మున్సిపల్ హైస్కూల్ కొత్త ఇండ్లు విద్యార్థి హారిక-స్మోక్ అబ్జర్వర్ ప్రదర్శన, అలాగే ద్వితీయ బహుమతిగా ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థి నాగసాయిరెడ్డి-హెల్త్ అండ్ టైప్స్ ఎంపిక, అలాగే తృతీయ బహుమతిగా మేలు పట్ల హైస్కూల్ విద్యార్థి తరుణ్ నాయక్-ఎర్త్ క్వేక్ ఎంపిక చేసి జిల్లా స్థాయికి పంపినట్లు తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎంఈవో ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో ఎంఈఓ-2 రెడ్డప్పశెట్టి, పాఠశాల హెచ్ఎం వసుంధర తదితరులు పాల్గొన్నారు.


బంగారుపాళ్యం: విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఎంఈవో

బంగారుపాళ్యం: విద్యార్థుల్లో దాగి ఉన్న విజ్ఞానాన్ని వెలికి తీసేందుకే వైజ్ఞానిక ప్రదర్శనలు చేపడుతున్నట్లు ఎంఈవో నాగేశ్వరావు తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో వైజ్ఞానిక ప్రదర్శన కార్యక్రమం హెచ్ఎం రాజేంద్ర ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎంఈవో మాట్లాడుతూ విద్యార్థుల్లో సైన్స్ పట్ల అవగాహన పెరిగిందన్నారు. వారి నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ఈ ప్రదర్శన ఎంతో ఉపయోగపడుతుందన్నారు. విద్యార్థులు తయారు చేసిన నమూనాలను ప్రదర్శించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం చెంగల్‌రెడ్డి, పార్థసారథి, సైన్స్ ఉపాధ్యాయులు హరిబాబు, చంద్రశేఖర్, షంషీర్‌ఖాన్ పాల్గొన్నారు.


సోమల: నమూనాలను పరిశీలిస్తున్న ఎంఈవో

సోమల: సోమల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మూడు ఉన్నత పాఠశాలలకు చెందిన విద్యార్థులు సైన్స్ నమూనాలను ప్రదర్శించారు. సోమల, సూరయ్యగారిపల్లి, నంజంపేట ఉన్నత పాఠశాలలకు చెందిన పలువురు విద్యార్థులు సైన్స్ ఎగ్జిబిషన్ నందు పలు నమూనాలను ప్రదర్శించగా ఎంఈఓ శివరత్నమ్మ అన్ని నమూనాలను తిలకించి విద్యార్థుల వద్ద నుండి ఆయా నమూనా పనిచేసే విధానం అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నూతన ఆవిష్కరణలకు విద్యార్థులలో సృజనాత్మకతను పెంపొందించేందుకు సైన్స్ ప్రదర్శనలు ఎంతో ఉపయోగపడతాయన్నారు.

ప్రభుత్వాసుపత్రిని ప్రైవేటుపరం చేస్తే ఊరుకోం..

అఖిలపక్ష పార్టీలు, ప్రజాసంఘాల హెచ్చరిక


చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట ధర్నా చేస్తున్న అఖిలపక్ష నేతలు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: చిత్తూరు ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిని పూర్తిగా ప్రైవేటుపరం చేసే చూస్తే ఊరుకోమని అఖిలపక్ష పార్టీలు, ప్రజాసంఘాల నాయకులు హెచ్చరించారు. మంగళవారం ఉదయం 11 గంటలకు స్థానిక ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి ఎదుట అఖిలపక్ష పార్టీలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.నాగరాజు, జనసేన పార్టీ జిల్లా నాయకులు ఎన్.దయారామ్, టిడిపి నాయకులు మేషక్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధానఆస్పత్రి ఏర్పడి ఇప్పటికి 212 సంవత్సరాల చరిత్ర ఉందన్నారు. అలాంటి ప్రభుత్వాసుపత్రిని ఇప్పటికే అపోలో సంస్థకు లీజుకు ఇచ్చిన ప్రభుత్వ ఇప్పుడు మరోసారి పూర్తిగా కార్పొరేట్ శక్తులకు అప్పచెప్పడాన్ని ఖండించారు. చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిని రాష్ట్ర ప్రభుత్వమే కొనసాగించాలని ప్రభుత్వానికి సంబంధించిన డాక్టర్లను, టెక్నీషియన్లను, సిబ్బందిని నియమించి ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిని కార్పొరేట్ శక్తులకు అప్పచెప్పితే సామాన్య మధ్యతరగతి ప్రజలకు వైద్యం దూరమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిని మెడికల్ కాలేజీగా మార్పు చేయాలని కోరారు. చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిని ప్రైవేటుపరం చేసే ప్రభుత్వానికి పోయేకాలం దగ్గర పడిందని హెచ్చరించారు. ఏఐటియుసి దాసరి చంద్ర, కే.మణి, జనసేన నాయకులు దేవినేని యశ్వంత్, మహిళా సమైక్య సమాఖ్య నాయకులు కె.విజయ గౌరీ, జనసేన మహిళా నాయకులు పుష్ప, దళిత సంఘాల ఐక్యవేదిక నాయకులు ధనంజయ, దళిత సంఘం జిల్లా నాయకులు కొత్తపల్లి శంకర్,ఎమ్మార్పీఎస్ నాయకులు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

చేతివృత్తులతో ఆర్థికాభివృద్ధి : సీడీపీవో


శిక్షణ సర్టిఫికేట్‌లు పంపిణీ చేస్తున్న సీడీపీవో

ప్రజాశక్తి-గంగాధరనెల్లూరు: చేతివృత్తులతోనే మహిళల ఆర్థికాభివృద్ధి సాధ్యమవుతుందని సిడిపిఓ వినతశ్రీ అన్నారు. పాలసముద్రం మండలంకు చెందిన రూరల్ అక్షన్ ఫర్ సోషయల్ సర్వీస్ సంస్థ ప్రధాన కార్యదర్శి చిట్టిబాబు ఆధ్వర్యంలో గంగాధర నెల్లూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆఫీసులో మహిళలకు కొబ్బరి పీచుతో దారాలు, మ్యాట్లు తయారీపై రెండవ రోజు శిక్షణ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు రీజనల్ ఆఫీసర్‌తో పాటు సిడిపిఓ సర్టిఫికెట్లులను పంపిణీ చేశారు. అనంతరం సిడిపిఓ వినతశ్రీ మాట్లాడుతూ రెడీమేడ్ ఫుడ్ లభిస్తున్నందున నేటి రోజుల్లో చిన్న పిల్లలు మొదలుకునే పెద్దల వరకు హోటల్, షాపుల్లో లభించే రెడీమేడ్ ఆహారం తీసుకుని అనారోగ్యాలకు గురవుతున్నారన్నారు. పౌష్టికాహారం లోపంతో అనారోగ్యం పాలవుతూ ఆసుపత్రులు చుట్టూ తిరగాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో చిన్నపిల్లల్లో సైతం బిపి, షుగర్ వంటి వ్యాధులతో బాధపడుతున్నారని పేర్కొన్నారు. రాజమండ్రి కాయర్ బోర్డు రీజనల్ ఆఫీసర్ ఏసుదాస్ మాట్లాడుతూ కేంద్రం సహకారంతో గ్రామీణ మహిళలకు ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి కాయర్ బోర్డు ద్వారా కొబ్బరి పీచుతో దారాలు, మ్యాట్లు తయారీపై శిక్షణను ఇస్తున్నట్లు చెప్పారు. రానున్న కాలంలో ప్రభుత్వాల సహకారంతో చిన్న పరిశ్రమలు ఏర్పాటై మరికొందరు ఉపాధి పొందే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ ప్రోగ్రాం అధికారిణి నీరజ, రూరల్ అక్షన్ ఫర్ సోషియల్ సర్వీస్ సంస్థ ప్రధాన కార్యదర్శి చిట్టిబాబు, వేల్యూర్ క్రాస్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు భూపతి, అక్కనగారిపల్లె హెడ్మాస్టర్ గంగాధరం, ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగరత్నమ్మ, పలువురు మహిళలు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత


ఎన్ఎస్ఎస్ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు

ప్రజాశక్తి-వెదురుకుప్పం: పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని వైఎస్సార్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి.అన్నపూర్ణ శారద అన్నారు. మంగళవారం వెదురుకుప్పం ఎన్.ఎస్.ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో పచ్చదనం-పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, పరిసరాలను శుభ్రంగా మార్చారు. కళాశాల ప్రాంగణంలో ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించి, చెత్తను వేరు చేసి, పునర్వినియోగం చేయడంపై అవగాహన కల్పించారు. పాత టైర్లు, బాటిళ్లతో అందమైన పూలదొంతలు, కూర్చొనే ప్రదేశాలను తయారు చేశారు. కంపోస్ట్ పిట్లు తవ్వడం, మొక్కలు నాటడం వంటి కార్యక్రమాలు కూడా నిర్వహించారు. ప్రిన్సిపాల్ కార్యక్రమాన్ని ప్రశంసించి, ఎన్.ఎస్.ఎస్ యూనిట్ కృషిని అభినందించారు. కార్యక్రమంలో డాక్టర్ వి.ప్రభాకర్ రావు, డాక్టర్ సి.మంగళ గౌరీ, డాక్టర్ పి.వెంకటేశు, డి.లక్ష్మీప్రసన్న, డాక్టర్ కె.శంకర్‌రెడ్డి, డాక్టర్ లావణ్యకుమారి, భరణినాథ్ రెడ్డి, డాక్టర్ పి.బాబు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ విజయం ఖాయం : జీజెఎం ట్రస్ట్ అధినేత


రైలును ప్రారంభిస్తున్న జీజెఎం ట్రస్ట్ అధినేత

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం ఖాయమని జిజేఎం చారిటబుల్ ట్రస్ట్ అధినేత, టీడీపీ నాయకులు జగన్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. యువగళం పాదయాత్ర ముగింపు సభ విజయనగరానికి జిజేఎమ్ చారిటబుల్ ట్రస్ట్ తరపున చిత్తూరు నుండి ఏర్పాటు చేసిన ప్రత్యేక రైలును జెండా ఊపి గురజాల జగన్మోహన్ నాయుడు, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు ప్రారంభించారు. యువగళం పాదయాత్ర ముగింపు సభకు చిత్తూరు నియోజకవర్గంలోని వేలాదిమంది టీడీపీ నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా గురజాల జగన్మోహన్ నాయుడు, దొరబాబు మాట్లాడుతూ యువగళం పాదయాత్రకు రాష్ట్రవ్యాప్తంగా విశేష స్పందన లభించిందన్నారు. జగన్మోహన్‌రెడ్డి పాలనపై ప్రజలు విసిగిపోయి ఉన్నారని, రాష్ట్రాన్ని దోచేస్తున్న వైసీపీ ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో ఓటు ద్వారా తగిన గుణపాఠం చెబుతారన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి గురజాల చెన్నకేశవనాయుడు, టిడిపి పార్లమెంటరీ కార్యదర్శి కోదండయాదవ్, వైవి రాజేశ్వరి పాల్గొన్నారు.

'యువగళం' అభినందనీయం

నగరి: టీడీపీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర విజయవంతంగా పూర్తి కావడం అభినందనీయం అని నగరి మున్సిపల్ 1వ వార్డు మాజీ కౌన్సిలర్ లత, సీనియర్ నాయకులు రామానుజం చలపతి అన్నారు. మంగళవారం వారు చంద్రబాబు, లోకేష్ ఫోటోలు బేనర్, ప్లకార్డులు చేతబట్టి నినాదాలు చేసి టీడీపీ కార్యకర్తలకు స్వీట్లు పంచి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో తెలుగు మహిళలు అలిమేలు, రాధ, పార్వతమ్మ, నీలమ్మ, ధనమ్మ, ఆదెమ్మ, నాయకులు గజేంద్ర, విశ్వ, సాయి, అరుల్, మణివన్నన్ పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి-రామకుప్పం: మండలంలోని 89పెద్దూరు పంచాయతీకి చెందిన వైసీపీ నాయకుడు కృష్ణప్ప అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ భరత్ ఆయన మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు రూ.పది వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఎమ్మెల్సీ వెంట ఎంపీపీ సుబ్రహ్మణ్యం, జడ్పిటిసి నితిన్ రాఘవరెడ్డి, నాయకులు ఉన్నారు.

కార్యకర్త మృతికి సంతాపం

రామకుప్పం: మండలంలోని బందార్లపల్లి పంచాయతీ సగినేకుప్పంకి చెందిన టీడీపీ నాయకులు సుబ్రమణ్యం గౌడ్ మృతి చెందారు. ఆయనకు టీడీపీ నేతలు సంతాపం తెలిపారు. మృత దేహానికి నివాళులు అర్పించారు. రూ.పది వేల ఆర్థిక సాయాన్ని ఆయన కుటుంబ సభ్యులకు అందజేశారు. నాయకులు మునస్వామి, ఆనంద్ రెడ్డి, రామమూరి తదితరులు పాల్గొన్నారు.

'విజయం' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: ప్రముఖ బహుళ జాతి కంపెనీ సుధీర్ లాండ గ్లోబల్ సర్వీసెస్ సమస్తలో ఉద్యోగాలకు విజయం విద్యా సంస్థల నుండి 6 మంది విద్యార్థులు ఎంపికైనట్లు విజయం విద్యాసంస్థల అధినేత డాక్టర్ తేజోమూర్తి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నవంబర్ 28వ తేది తిరుపతిలోని ఎస్జీఆర్ కళాశాలలో నిర్వహించిన రాత పరీక్షల ఫలితాలను మంగళవారం విడుదల చేయడం జరిగిందని ఈ ఫలితాల్లో తమ కళాశాల విద్యార్థులు 6 మంది అర్హత సాధించడం తమ విద్యా సంస్థలకు ఎంతో గర్వకారణంగా ఉందని పేర్కొన్నారు. ఎంపికైన విద్యార్థులకు వార్షిక ఆదాయం మూడు లక్షల ఉంటుందని పేర్కొన్నారు. ఎంపికైన విద్యార్థులను అధ్యాపకులను కళాశాల అధినేత అభినందించారు.

బాలుడి కిడ్నాప్ కేసు ఛేదించిన పోలీసులు

ప్రజాశక్తి-రామకుప్పం: మండల కేంద్రంకు కూత వేటు దూరంలో ఉన్న డాక్టర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న బాలుడి కిడ్నాప్ కేసును రామకుప్పం పోలీసులు ఎట్టకేలకు ఛేదించారు. మంగళవారం ఎస్ఐ శివకుమార్ తెలిపిన వివరాల మేరకు.. మిట్టపల్లి గ్రామ సమీపంలోని డాక్టర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో చదువుతున్న బాలుడిని హరీష్ రెడ్డి(35) అనే వ్యక్తి బాలుడికి మాయ మాటలు చెప్పి కిడ్నాప్ చేశాడన్నారు. సాయంత్రం ముందస్తు సమాచారం మేరకు మండల కేంద్రం శివారులో అతన్ని గాలించి అదుపులోకి తీసుకున్నమన్నరు. బాలుడిని క్షేమంగా తల్లిదండ్రులు, గురుకుల పాఠశాల ఉపాధ్యాయుల సమక్షంలో బాలుడిని అప్పగించడం జరిగిందన్నారు. కిడ్నాప్ చేసిన హరీష్‌రెడ్డిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించమన్నారు. మండలంలో ఇటువంటి సంఘటనలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకొని జైలుకు పంపుతామని హెచ్చరించారు.


నిందితుడిని అరెస్ట్ చూపుతున్న పోలీసులు

మోహన్‌రెడ్డికి పరామర్శ

ప్రజాశక్తి - కార్వేటినగరం: మండలంలోని పాత డేరా కండ్రిగకు చెందిన వైసీపీ నేత మోహన్‌రెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయ పడ్డారు. విషయం తెలుసుకున్న డిప్యూటి సీఎం నారాయణ స్వామి మంగళవారం మోహన్‌రెడ్డిని పరామర్శించారు. ప్రమాద కారణాలను తెలుసుకున్నారు. ప్రభుత్వ పరంగా సాయం అందేలా చేస్తానని భరోసా ఇచ్చారు. ఆయన వెంట ఎంపీటీసీ ధనశేఖర్ యాదవ్, సర్పంచ్ పెరియస్వామిరెడ్డి, మాజీ ఎంపీటీసీ వెంకటరత్నం, నాయకులు లక్ష్మయ్య ఉన్నారు.


మోహన్‌రెడ్డిని పరామర్శిస్తున్న డిప్యూటి సీఎం

'ప్రజా సంక్షేమానికి సీఎం కృషి'


కార్యక్రమంలో మాట్లాడుతున్న రామచంద్రారెడ్డి

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: ప్రజా సంక్షేమానికి సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ పాలకూరు రామచంద్రారెడ్డి అన్నారు. మంగళవారం తుంబ కుప్పం సచివాలయంలో ఏపీకి జగనే ఎందుకు కావాలి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను కార్యక్రమం ద్వారా వివరించారు. గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులను తెలియజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ అమరావతి, వైస్ ఎంపీపీ శిరీష్‌రెడ్డి, మాజీ సర్పంచ్ అన్నామల్‌రెడ్డి, నాయకులు ప్రవీణ్‌కుమార్ రెడ్డి, సుధాకర్‌రెడ్డి, మంజు, ప్రభు నాయుడు, కిషోర్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

భవన నిర్మాణ పనుల పరిశీలన


భవన నిర్మాణ పనులు తనిఖీ చేస్తున్న జెడ్పీ సీఈవో

ప్రజాశక్తి-సదుం: నియోజకవర్గ స్థాయి సమావేశాల నిర్వహణకు సదుం ఎంపీడీవో కార్యాలయంలో నిర్మిస్తున్న నూతన భవన నిర్మాణ పనులను జెడ్పీ సీఈవో ప్రభాకర్‌రెడ్డి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇంజనీరింగ్ అధికారులతో కలిసి భవన నిర్మాణ పనులు గురించి, మెటీరియల్స్, ఫర్నిచర్ తదితర అంశాలు గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. కార్యాలయం ఆవరణలో కమ్యూనిటీ టాయిలెట్స్ నిర్మించుటకు ప్రతిపాదనలు పంపాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జడ్పిటిసి సోమశేఖర్ రెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ రెడ్డెప్ప రెడ్డి, మదనపల్లి పి.ఆర్ ఈఈ చంద్రశేఖర్ రెడ్డి, సదుం పిఆర్ డిఈ మురళి, ఎంపీడీవో వరప్రసాద్, ఏఈ వినోద్ పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి : ఎస్ఐ


సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ

ప్రజాశక్తి-సోమల: సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సోమల ఎస్ఐ వెంకట నరసింహులు అన్నారు. ఇరికిపెంట గ్రామంలో మంగళవారం ప్రజలతో సమావేశమై సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. రహదారి సూత్రాలు పాటించాలని సూచించారు.

ఘనంగా చల్లాబాబు జన్మదినం


శుభాకాంక్షలు తెలుపుతున్న రమేష్‌రెడ్డి

ప్రజాశక్తి - చౌడేపల్లి: పుంగనూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా రామచంద్రారెడ్డి (చల్లాబాబు) పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా చౌడేపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు రమేష్ రెడ్డి(చిట్టి) టిడిపి నాయకులు, కార్యకర్తలతో చల్లబాబు నివాసం రొంపిచర్లకు వెళ్లి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

నగరంలో జాతర కోలాహలం

ప్రజాశక్తి-కార్వేటినగరం: బంగారమ్మ ఆలయంలో జాతర పురస్కరించుకొని మంగళవారం ప్రత్యేక అభిషేకాలు, పూజలు, అలంకరణలు జరిగాయి. మండల కేంద్రంలో ఎటు చూసినా భక్తుల సందడి నెలకొంది. యువత, వివిధ వేషధారణలతో పిల్లలు, పెద్దలు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. బంగారమ్మ, నడివీది గంగమ్మలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆలయం వద్ద మహిళలు పొంగళ్లు వండి అమ్మవారికి పిండిదీపాలతో నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అలాగే అంబళ్లను భక్తులకు పంచిపెట్టారు. మహిళా భక్తులు తడిబట్టలతో ఆలయం చుట్టూ పొర్లుదండాలు పెట్టారు. కొందరు వేపాకులను ధరించి అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. జాతర ఏర్పాట్లను ఆలయ కమిటీ అధ్యక్షుడు కే.ప్రసాద్, కార్యదర్శి చంద్రశేఖర్ పిళ్లై, ఉపాధ్యాక్షుడు రంగనాథమొదలియార్ పర్యవేక్షించారు. జాతరకు ఏర్పాటు చేసిన విద్యుత్ దీపాలంకరణ చూపరులను ఆకట్టుకుంది. పలువురు గ్రామస్తులు మదన వేషకాలతో అలరించారు.


మదన వేషధారణలో స్థానికులు

జాతరకు సహకరించండి : సీఐ

రెండు రోజు పాటు జరిగే బంగారమ్మ జాతరలో అవాంచనీయ సంఘటనలు జరగకుండా ప్రజలు పోలీసులకు సహకరించాలని సీఐ సత్యబాబు కోరారు. ఆలయ కమిటీ సభ్యులతో పలు భద్రతా పరమైన అంశాలను చర్చించారు. పటిష్ఠంగా పోలీస్ బందోబస్తు నిర్వహిస్తామన్నారు. ఎస్.ఐ దస్తగిరి ఆయన వెంట ఉన్నారు.

ప్రభుత్వ స్థలాన్ని కాపాడండి

నాయనవారిపాలెం వాసుల వేడుకోలు

ప్రజాశక్తి-చౌడేపల్లి: ప్రభుత్వ స్థలంలోని పలు కార్యాలయాలు ఇతరులు ఆక్రమించుకునే ప్రయత్నం చేస్తున్నారని వాటిని కాపాడాలని పలువురు తహశీల్దార్‌కు మొరపెట్టుకున్నారు. మంగళవారం వినతి పత్రం అందజేశారు. చౌడేపల్లి పట్టణంలోని నాయినివారిపాలెంలో ప్రాథమిక పాఠశాల కమ్యూనిటీ భవనము ప్రభుత్వ బోరును ఆక్రమించేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని ప్రభుత్వ బోరు వద్ద పేడ దిబ్బలు వేస్తుండడంతో బోరు కలుషితమై రోగాల బారిన పడుతున్నామని నాయనవారిపాలెం వాసులు తహసిల్దార్ మాధవరాజుకు వివరించారు. ఎంపీడీవో సుధాకర్‌లను ఆశ్రయించి సమస్యను తెలియజేశారు. ఆక్రమితదారులపై వెంటనే చర్యలు తీసుకొని ప్రభుత్వ పాఠశాల భవనాన్ని మంచినీటి బోరు కమ్యూనిటీ హాలును కాపాడాలని కోరారు. వారిపై చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు. నాయనవారిపాలెం వాసులు సురేష్, ఉమా, విమలమ్మ తదితరులు పాల్గొన్నారు.

దారి సమస్య పరిష్కరించాలని వినతి

గ్రామానికి చెందిన దారి సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు తహశీల్దార్ మాధవరాజుకు వినతి పత్రాన్ని అందించారు.


తహశీల్దార్‌కి విన్నవిస్తున్న గ్రామస్తులు

గ్రామస్తుల కథనం మేరకు.. మండలంలోని పంచాయతీ కేంద్రం ఏ.కొత్తకోట హరిజనవాడ పొలాలకు మంచినీటి బోరు వద్దకు వెళ్లేందుకు తరాలుగా దారి ఉందని గ్రామస్తులు తెలిపారు. అయితే అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తి దారిని అడ్డగించి కట్టడాలు ఏర్పాటు చేసుకుంటున్నాడని మహిళలు వాపోయారు. తరతరాలుగా ఉన్న దారిని అడ్డుకున్నాడని వెంటనే పరిష్కరించాలని వినతి పత్రాన్ని అందించినట్లు తెలిపారు. స్పందించిన తహశీల్దార్ పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

సచివాలయానికే పరిమితం చేయండి

- జెఎల్ఎంల నిరసన

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: సచివాలయ పరిధికి మాత్రమే తమకు పరిమితం చేయాలని, సమస్యలు పరిష్కరించాలని జేఎల్ఎం, గ్రేడ్-2లు డిమాండ్ చేశారు. మంగళవారం మండల విద్యుత్ కార్యాలయం ఎదుట నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఆంధ్రప్రదేశ్ గ్రామ, వార్డు సచివాలయ ఎనర్జీ ఎంప్లయ్ అసోసియేషన్ చిత్తూరు జిల్లా అధ్యక్షులు కె.రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి నరేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ సంజీవ్ నాయక్ మాట్లాడుతూ పండుగ పర్వదినాలు, ఆదివారం, రెండవ శనివారం ప్రభుత్వ సెలవు దినాల్లో సైతం పనిచేస్తూ ప్రభుత్వానికి ఇటు విద్యుత్ సంస్థకు మంచి పేరు తెస్తున్నామన్నారు. క్రింది స్థాయి విద్యుత్ ఉద్యోగులు చేసే ప్రతి పనిని ఎనర్జీ అసిస్టెంట్ సెక్రటరీలతోనే పనిచేయిస్తూ పని భారాన్ని మోపుతున్నారని అసహనం వ్యక్తం చేశారు. సచివాలయ పరిధిలోనే పనిచేసే విధంగా ఉత్తర్వులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈహెచ్ఎస్ హెల్త్ కార్డులను మంజూరు చేయాలని కోరారు. ఈపిఎఫ్ కాకుండా సచివాలయ ఉద్యోగుల మాదిరిగానే జిపిఎస్ అమలు చేయాలని విజ్ఞప్తించారు. విద్యుత్ ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు రూ.50లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలన్నారు. అనంతరం లైన్‌మెన్‌కి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో రాజీవ్‌గాంధీ, భాస్కర్, నరసింహులు, సోమశేఖర్, రమేష్, చలపతి, దొరస్వామి, మునిరాజ, రెడ్డెప్ప, మహేష్, శ్రీకాంత్, అరుణ్ తదితరులు ఉన్నారు.


వినతి పత్రం అందిస్తున్న జెఎల్ఎంలు

అద్దె మేమే చెల్లిస్తాం... క్యాంటీన్ కేటాయించండి

మున్సిపల్ కమిషనర్‌కు టిడిపి నేతల వినతి

ప్రజాశక్తి- గంగవరం: మున్సిపాలిటీకి ఆదా యం చేకూరాలనే పేరుతో పలమనేరు ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో గత ప్రభు త్వంలో నిర్మించిన అన్న క్యాంటీన్‌ను ఇతర వ్యాపార కార్యకలాపాలకు కేటాయించొద్దని పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్‌కు వినతిపత్రం సమర్పించారు. త్వరలో జరగ నున్న మున్సిపల్ సమావేశానికి సంబం ధించిన అజెండాలో 27వ అంశంగా అన్న క్యాంటీన్‌ను అద్దెకి చెల్లించే అంశాన్ని పొందుపరచడంపై స్పందించిన టిడిపి నాయకులు మంగళవారం కార్యాలయానికి చేరుకొని కమిషనర్‌కు వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా ఆ పార్టీ పట్టణ అధ్యక్షులు ఆర్‌బిసి.కుట్టి, ప్రధాన కార్యదర్శి గిరిబాబు మాట్లాడుతూ పేదలకు 5 రూపాయలకే పట్టెడన్నం పెట్టి ఆకలి తీర్చే సదుద్దేశంతో గత ప్రభుత్వంలో అన్న క్యాంటీన్‌ను ప్రారంభించడం జరిగిందని గుర్తు చేశారు. కానీ వైసిపి ప్రభుత్వం అధికారం చేపట్టాక క్యాంటీన్లను మూసివేసి పేదలనోటి కాడ కూడు లాగేసిందన్నారు. గత ఏడాదిగా మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక మార్కెట్ కమిటీ వద్ద రోడ్డుపై అన్న క్యాంటీన్‌ను నిర్వహిస్తున్నామని, ఇక్కడి పాత అన్న క్యాంటీన్ ఇతరులకు కేటాయించకుండా క్యాంటీన్ నిర్వహణ తమకే కేటాయిస్తే అద్దె చెల్లించేందుకు తాము సిద్ధమని నాయ కులు కమిషనర్‌కు తెలియజేశారు. మాన వతా దక్పథంతో ఈఅంశాన్ని చూడాలని వారు ఆయనకు విన్నవించారు. ఈ కార్యక్రమంలో సుబ్రహ్మణ్యం గౌడు, మురళి, శ్రీధర్, హనీఫ్, సుధాకర్, సుబ్బనాగయ్య, వీరప్ప, లోకేష్, శ్రీనివాసులు, సుబ్రహ్మ ణ్యం, అబ్దుల్లా, సురేంద్ర, భాస్కర్ పాల్గొన్నారు.


కమిషనర్‌కు వినతిపత్రం అందిస్తున్న టిడిపి నాయకులు